మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



గణేష్ మండపాలపై ప్రత్యేక నిఘా పెట్టండి

-రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

-పెండింగ్ కేసుల సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ అనురాధ

.మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ అనురాధ

హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు31, ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేయబోయే గణేష్ మండపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ శ్వేత అధికారులను ఆదేశించారు. శనివారం రోజున సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో హుస్నాబాద్ పెండింగ్ కేసులపై ఎసిపి, సిఐ, ఎస్ఐలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఆయా మండలాలు, గ్రామాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ రోజు సాయంత్రం ఇన్ఫోర్స్ మెంట్ వర్క్ వాహనాలను కచ్చితంగా తనిఖీలు చేయాలన్నారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా ప్రతీ పోలీస్ స్టేషన్‌లో కమిటీల మీటింగ్‌లు నిర్వహించాలన్నారు. పెండింగ్ కేసులను వెంటనే డిస్పోజల్ చేయాలని, ఒక వ్యక్తిపై చార్జిషీట్ ఓపెన్ చేసే ముందు పూర్తి వివరాలు, బందువుల వివరాలు, ఇంట్రాగేషన్ రిపోర్టు తీసుకుని ఓపెన్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌లలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. తమ సర్కిల్ పరిధిలో ప్రతీ నెలా రివ్యూలు నిర్వహించాలని సంబందిత ఎసిపిలకు సూచించారు. స్టేషన్‌లలో ఉన్న క్రైమ్ వెహికిల్ కోర్టులో డిస్పోజల్ చేయాలన్నారు. వాహనాలు అప్పగించడంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. గంజాయి కేసుల్లో నిందితులపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలన్నారు. విధి నిర్వహణలో ఆలసత్వం వహించవద్దని, ఆలస్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్, సిఐలు కోండ్ర శ్రీనివాస్, శ్రీనుఎస్బి సిఐ ఎర్రల కిరణ్, కంట్రోల్‌రూం సిఐ మల్లేశం, ఐటి సెల్ ఎస్ఐ నరేందర్‌రెడ్డి, ఎస్ఐలు తోట మహేష్, విజయ్‌భాస్కర్, రాజు, షేక్‌మహబూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అశ్రిత్‌కుమార్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త :

సిద్దిపేట మున్సిపల్ నూతన కమిషనర్‌గా అశ్రిత్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన కె. ప్రసన్నరాణి వరంగల్ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో హైదారాబాద్ జిహెచ్ఎంసిలో పని చేస్తున్న సంధ్యను కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె బాధ్యతలు స్వీకరించలేదు. దీంతో డీఈగా పని చేస్తున్న ప్రేరణకు ఇంచార్జి కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈక్రమంలో కల్వకుర్తి కమిషనర్‌గా పని చేస్తున్న అశ్రిత్ కుమార్‌ను సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం, ఆగస్టు31 ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మందుల కొరత రానీయొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ కుండీలు, డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. అలాగే పరిసరాలను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో మాట్లాడారు. మెడికల్ స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రానున్న 72 గంటలు భారీ వర్షాలు ఉన్న కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అంటు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, వైరల్ ఫీవర్, డెంగూ, మలేరియా లాంటివి రాకుండా మందుస్తు చర్యలు చేపట్టాలన్నారు. గుంతల్లో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్‌ను చల్లాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలని, ఇళ్లల్లో వాడే కూలర్స్, ఫ్రిజ్, ఏసీలలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలని, జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులు, కూలిపోయే స్థితిలో ఉనన‌న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ, టైపాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని తెలిపారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండారాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు.

ఆరోగ్య కేంద్రంలో రోగితో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపిహెచ్ఈవో మదన్‌మోహన్, పంచాయితీ కార్యదర్శి అంజయ్య, ఫార్మాసిస్ట్ సరిత, అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

-కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

-మండల స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి, ఆగస్టు31 ప్రభాతవార్త:

వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హచ్చరిక నేపథ్యంలో జిల్లాకి రెడ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు పనిచేసే చోట కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని అన్నారు. మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలకు స్పందించి నరపజలకు సేవలు అందించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని, వర్షాలు, వరదలు సంభవించినప్పుడు లో లెవల్ కల్వర్టులు, నీరు చచేరిన రహదారులు దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. పశువులను మేతకు బయటకు వదల కుండా ఇంటిపట్టేనే ఉంచాలని, వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వ్యవసాయ పనులకు వెళ్లొద్దన్నారు. జిల్లాలో మండలాలు లోతట్టు ప్రాంతాల్లో ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. రాబోయే రెండు, మూడు రోజులు చాలా కీలకమ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి ముంపుకు గురయ్యే గ్రామాల నరపజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి ప్రజలు నివాసం ఉండకుండా తరలింపు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా అంటూ ఎప్పటికప్పుడు తనకు నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో అత్యవసర సమయాలలో వినియోగించుకునే విధంగా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లా స్థాయిలో 939194225424 గంటలు పనిచేయు విధంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఏదేని అత్యవసర సేవలకు కంట్రోల్ రూం నెంబర్లకు కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

మౌలికవసతులను ఏర్పాటు చేయాలంటూ వినతి

రవాణాశాఖమంత్రి పొన్నంను కలిసి తమ వినతిని అందచేస్తున్న విశ్రాంత ఆర్టీసి కార్మికులు

హుస్నాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త

రాష్ట్రరోడ్డురవాణాసంస్థ పక్షాన డిపోల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో పించన్ సౌకర్యంతో పాటు మౌళిక వసతులను కల్పించాల్సిందిగాఆ కోరుతూ హుస్నాబాద్ ఆర్టీసి ఉద్యోగులుగా పదవీ విరమణ పొందిన కార్మికులు రాష్ట్రరవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించి వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో తమ పక్షాన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అందరూ కూర్చుండి చర్చించుకునేందుకు అవసరమైన రెండుగుంటల స్థలంతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో తమకు కూడా పించన్ అంచేందుకు చొరవ తీసుకోవాలని వారు వేడుకున్నారు. దీంతో పాటు తమకు రేషన్‌కార్డు, వృద్ధాప్యపించన్, ఇందిరమ్మఇళ్ళులాంటవి కేటాయించాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసివిశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముప్పిడి రాజారెడ్డి, కార్యదర్శి అక్బర్, కోశా:ధికారి బండి శంకర్, గౌరవ అధ్యక్షులు బత్తిని పాయిలుగౌడ్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ శివయ్య, నాయకులు చిత్తారి రవిందర్‌లు పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలి

-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంతోష

శివ్వంపేట, ఆగస్టు31 ప్రభాతవార్త:

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో షెడ్యూల్ ప్రకారమే కార్యక్రమాలు నిర్వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష అన్నారు. శనివారం విప్వంపేట సెక్టార్ పరిధిలో అంగన్వాడీ టీచర్లకు బిక్య తాండ అంగన్వాడీ కేంద్రంలో సమావేశం నిర్వహించి అంగన్వాడీ టీచర్లకు డిసెంబర్ 1 నుండి 30 వరకు జరిగే కార్యక్రమాలపై శిక్షన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు జరిగే పోషణ మాస ఉత్సవాలు ప్రతి రోజు ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో షెడ్యూల్ ప్రకారమే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం బిక్య తండాలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఏక్ పేడ్ మా కే నామ్

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్ కాంప్లెక్స్ ఆవరణలో జిల్లా సంక్షేమశాఖ అధికారి లలిత కుమారి ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా శనివారం అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ సోమవారం నుంచి పోషణ మాసం మొదలవుతుందని, జిల్లాలో ప్రతి రోజు సెప్టెంబర్ మాసం మొత్తం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన నిర్వహించాలన్నారు. ఈ ఏడాది థీమ్స్-అనీమీయం, గ్రోత్ మానిటరింగ్, కాంపల్లిమెంటరీ ఫీడింగ్, పోషణ్ భి పడాయిబి యూస్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ గుడ్ గవర్నెన్స్‌లపై ప్రతి రోజు అవగాహన కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ, పోషణ్ అభి యాన్ కో-ఆర్డినేటర్లు సౌమ్య, నవీన్ కుమార్, అంగన్‌వాడి టీచర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చదువుతో పాటు చట్టాలపై అవగాహన అవసరం

-విద్యార్థులకు సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి సూరికృష్ణ

జహీరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త: చదువుతో పాటు విద్యార్థులు చట్టాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందని సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ సూచించారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ జహీరాబాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి సూరి కృష్ణ హాజరై విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండేందుకు చట్టాలపై అవగాహన అవసరమని, సమస్యలు వస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పడుతాయన్నారు. ఫోక్సో, సమాచార హక్కు, మోటారు వాహనాల, బాలకార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నిరోధక, జువైనెల్ జస్టిస్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సేవా సహాయంపై న్యాయమూర్తి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను తోలాలన్నారు. బాల్యవివాహాలు, బాలకార్మికులు కానవస్తే తహసీల్దార్, పోలీసు ఠాణా, మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో సమాచారం అందించాలని లేదా 1098కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, శ్రీనివాస్‌ఖన్నా, న్యాయవాదులు సందీప్ కుమార్, ప్రవీణ్‌కుమార్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగ్ వాలంటీర్లు, పాఠశాల ఇంచార్జి రామక్రిష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు కట్టుదిట్టమైన తనిఖీలు

-ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు

-అనుమానితులు, కొత్త వ్యక్తుల కదలికల సమాచారం తెలియజేయాలి

-జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు31 ప్రభాతవార్త:

దొంగతనాల నివారణకు కట్టుదిట్టమైన తనిఖీలు చేస్తున్నామని, ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు చేశామని, అనుమానితులు, కొత్త వ్యక్తుల కదలికల సమాచారం తెలియజేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. దొంగతనాలు, నేరాల నిర్మూలనలకు, శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో తనిఖీలు, కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. శనివారం మెదక్ పట్టణం, మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని అవుసులపల్లి వద్ద మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణ సీఐ నాగరాజు, మెదక్ రూరల్ ఎస్ఐ మురళి, హవేళిఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది మొత్తం 45 మంది పోలీసు అధికారులతో ఆకస్మికంగా కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించి సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే డయల్ 100కు గానీ, సంబంధిత పోలీసు అధికారులు ఫోన్ చేస్తే వెంటనే చర్యలు చేపడుతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వల్ల దొంగతనాలు, నేరాల రేటు తగ్గుతుందని, ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కలిగి ఉండాలని, చిన్న పిల్లలకు వాహనాల ఇవ్వరాదని, మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా మెదలాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, వారిని మానసికంగా, శారీరకంగా హింసించిన వారి పట్ల చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలు, కాలనీల్లో మరింత స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

శివ్వంపేట, ఆగస్టు31 ప్రభాతవార్త:

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండల కేంద్రమైన శివ్వంపేటలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట గ్రామానికి చెందిన వజ్జ మల్లేష్ శుక్రవారం రాత్రి ఆత ఇంటికి తాళం వేసి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ఇంట్లో పడుకున్నారు. తెల్లవారు జామున పాత ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి 8000 రూపాయల నగదు, రెండు పట్టు చీరలు దొంగలించారని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి క్లూస్ టీం వచ్చి వివరాలు సేకరించచారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

-మండల ప్రజలకు ఎస్ఐ సూచనలు

పాపన్నపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త: భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. శనివారం ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి బొర్లుతాయన్నారు. మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు నదికి వరద వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని, అందుకు రైతులు, మత్స్యకారులు, పశుకాపరులు నదిలోకి వెళ్లకూడదని సూచించారు. ఏడుపాయలకు వనదుర్గా భవాని అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు నది వైపు వెళ్లకుండా ఉండాలని పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అవసరమైతే పాపన్నపేట ఎస్ఐ 871265792కు సమాచారం అందించి సహాయం అందుకోవాలని మండల ప్రజలకు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ సూచించారు.

అతిథి అధ్యాపకుల పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానం

నర్సాపూర్ అగస్టు 31. ప్రభాతవార్త:

నూతనంగా ఏర్పడిన కౌడిపల్లి డిగ్రీ కళాశాలలో పనిచేయుటకు అతిథి అద్యాపకుల పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరకాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కౌడిపల్లి డిగ్రీ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్, ఎకనామిక్స్, కామర్స్, కెమిస్ట్రీ, బొటనీ, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ అధ్యా పకుల పోస్టులను భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఈ పోస్టులకు దరఖాస్తులు చేసుకోదలిచివారు సంబందిత సబ్జెక్ట్ ల్లో నెట్, సెట్ పిహెచ్‌డీ కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పిజీలో 50 శాతం, ఇతర అభ్యర్థులు 55 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. ఈ మేరకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 3 సాయంత్రం 5 గంటల లోపు మెదక్ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. అంతేగాక దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 4 న ఉదయం 11 గంటలకు మెదక్ డిగ్రీ కళాశాలలో జకిగే ఇంటర్వ్యూ లకు అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాల్సి ఉంటుందని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ తెలిపారు.

నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా రామకృష్ణారావు

నర్సాపూర్ అగస్టు 31. ప్రభాతవార్త : నర్సాపూర్‌మున్సిఫల్ కమీషనర్ గా రామకృష్ణావు బదిలీ పై వచ్చారు. కాగా ఇంతకు ముందు నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన జైత్‌రామ్‌నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు మున్సిఫల్ కమీషనర్ గా పని చేసిన జైత్‌రామ్‌నాయక్ హైద్రాబాద్ ప్రదాన కార్యాలయానికి అటాచ్ చేస్తు ఆయన స్థానంలో జీహెచ్ఎంసి హైద్రాబాద్ నుండి రామ కృష్ణారావు నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్‌గా బదిలీపై వచ్చారు. ఈ మేరకు నర్సాపూర్ మున్సిపల్ కమీషనర్‌గా బాద్యతలు చేపట్టనున్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక దృష్టి సారించాలి

-వైద్యులకు జిల్లా కలెక్టర్ క్రాంతి సూచన

సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

కంది, ఆగస్టు 31, ప్రభాతవార్త: ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యులు ప్రత్యేకంగా దృష్టిని సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. కందిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రెవిన్యూ కార్యాలయం, సబబ్ రిజిస్టార్ కార్యాలయం, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు వైద్యులు, వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ప్రయివేటు ఆసుపత్రుల వైపు చూడకుండా వైద్య సేవలు అందించాలన్నారు. రెవిన్యూ కార్యాలయంలోని రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ధరణి ఫిర్యాదులు వెంటనే పరిష్కారం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తహసీల్దార్ విజయలక్ష్మిని ఆదేశించారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు. జిల్లా సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను పరిశీలించి విద్యార్థినులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని, ఉన్నతులుగా ఎదగాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వర్షాకాలం దృష్ట్యా వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి ఆవరణలో నిల్వ నీరు ఉంచొద్దని. .నిల్వ నీరు ఉండడంతో దోమలు అభివృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదాకరమైన వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. డెంగ్యూ, మలరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. భోజనం చేసిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. రోబోటిక్, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లను పరిశీలించారు. అనంతరం నాసార్‌పురలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. ఆమె వెంట ఇంచార్జి కమిషనర్ ప్రేరణ, శానిటరీఇన్స్‌పెక్టర్ వనిత తదితరులు ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

రాజకీయాలకు అతీతకంగా సనాతన ధర్మాన్ని కాపాడాలి

అఫ్జల్‌గంజ్, ఆగస్టు 31ప్రభాతవార్త: రాజకీయాలకు అతీతకంగా సనాతన ధర్మాన్ని కాపాడాలని ప్రజా ఏక్తా జాతీయఅధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త పిలుపునిచ్చారు. ఈ మేరకు సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో గౌలిగూడలోని ప్రజాఏక్తా కార్యాలయంలో సమితి ట్రస్ట్ ప్రతినిధులు వి.పి సంజయ్, పేం దరిగుప్త, సాయిబాబా, సుమన్, బోనాల శ్రీనివాస్‌గుప్తను కలిసి సన్మానించి ఆయొధ్య రాముని ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలోమాధురి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా

బేగంబజార్, ఆగస్టు31ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు గాను తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. పివి నరసింహారావు తెలంగాణ వెటర్నటీ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలోని పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్ హుస్సేన్, తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డిజిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మన్, తెలంగాణ నాల్గవ తరగతి సెంట్రల్ అధ్యక్షులు గద్దం జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

నిర్వాహకులను అభినందించిన మాజీ మంత్రి

విలేశ్వర మందిరంలో మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ పూజలు

బేగంబజార్, ఆగస్టు31ప్రభాతవార్త: ప్రతియేటా మాదిరిగానే ఈసంవత్సరం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని భాగ్యనగర్ శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన నిర్వాహకులను మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ అభినందించారు. ఉస్మాన్‌షాహి విలేశ్వర మందిరంలో ఆయన బాలకృష్ణసమాజ్, విలేశ్వర మందిర, ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ సమితినిర్వాహకులు బోయిని సందీప్ యాదవ్‌ను అభినందించారు. బిజెపినాయకులు గోవింద్‌రాఠి కూడా పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బాలకృష్ణసమాజ్ అధ్యక్షులు వి.కిషన్ యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు రాజు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

3న వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం

అత్తాపూర్ ఆగస్టు31,ప్రభాతవార్త : రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 10వ వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 3వ తేదిన నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్. పి.రఘురామిరెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరగనున్న వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ కేంద్రియ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బిజె రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎం.రఘునందన్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. 2014లో ఏర్పాటైనప్పటి నుండి పిజెటిఎస్‌ఎయు జాతీయస్థాయిలో అనేక ఉన్నత శిఖరాల్ని అందుకుందని రఘురామిరెడ్డి వివరించారు. ఈ పదేళ్లలో 5 కొత్త వ్యవసాయ కళాశాలలు, ఒక ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల, 4 వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల్ని ప్రారంభించినట్లు తెలిపారు. సీట్ల సంఖ్యను 1360కి పెంచడం జరిగిందని అమెరికాలోని ఆబర్న్ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చర్‌లో పిజి కోర్సు అభ్యసించేందుకు విద్యార్థులకు ఓవర్సీస్ ఫెలోషిప్ అందించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో విశ్వవిద్యాలయం తీసుకున్న చర్యలు వల్ల 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాల్లో పిజెటిఎస్‌ఎయు 37వ స్థానాన్ని సాధించిందని వివరించారు. 2017లో ఎస్‌ఎఆర్ ప్రకటించిన ర్యాంకుల్లో పిజెటిఎస్‌ఎయు జాతీయస్థాయిలో 6వ స్థానంలో నిలిచింది.

వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ ఆఫీసర్ పదవీ విరమణ

అత్తాపూర్ ఆగస్టు31,ప్రభాతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న రమేష్ శనివారం పదవి విరమణ చేశారు. పదవి విమరణ చేసిన సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్‌ను సెక్యూరిటీ అధికారులు ఎస్‌కె నయీమ్, యాదగిరి, హరి నారాయణల ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డుల సంఘం అధ్యక్షుడు సన్నీ, నరసింహ, ఎన్.రాము, బాలయ్య, హరికృష్ణ, దశరథ్, సెక్యూరిటీ గార్డుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డులు మాట్లాడుతూ... పదవి విరమణ చేసిన రమేష్ విధినిర్వహణలో నిక్కచ్చిగా ఉన్న ఎంతో ఆప్యాయంగా ఉండేవారన్నారు. ఆయన శేష జీవితం ఆరోగ్యం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

గణేష్ ఉత్సవాల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

అత్తాపూర్ ఆగస్టు31,ప్రభాతవార్త : గణేష్ ఉత్సవాల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్ పరిధిలోని పత్తికుంట చెరువులో జరుగుతున్న నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను డిసి రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ....గణేష్ నిమజ్జనానికి అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నామని గణేష్ మండపాల నిర్వాహకులు ప్రశాంతవాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు .ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు.

అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలి

బేగంపేట ఆగస్టు 31,ప్రభాతవార్త

అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉంచాలని ఓల్డ్‌బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పోరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఓల్డ్‌బోయిన్ పల్లి డివిజన్ లోని భవానీ నగర్ లో దుర్గాభవానీ అమ్మ వారి 13వ వార్షికోత్సవ ఉత్సవాలలో కార్పోరేటర్ ముద్దం పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ ముద్దం నర్సింహయాదవ్ మాట్లాడుతూ శ్రావణ మాసం లో అమ్మ వారిని మహిళలు కుంకుమార్చనలతో ఎంతో భక్తి శ్రద్దలతో పూజిస్తారని, అమ్మ వారి అనుగ్రహం అందరిపైన ఉంచాలని అమ్మ వారిని కోరుకున్నానన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ముద్దం ప్రారంభించారు.

9న ఇందిరాపార్కు వద్ద 'గిరిజన సింహగర్జన"

హైదరాబాద్ ఆగస్టు 30 ప్రభాతవార్త: సేవాలాల్ సేనా 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబరు 9న నగరంలోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించబోయే 'గిరిజన సింహగర్జన'ను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవనాయక్ పిలుపునిచ్చారు. శనివారం బాగ్‌లింగంపల్లి సేవాలాల్ సేన కేంద్ర కార్యాలయంలో 'సింహగర్జన'కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా గిరిజనులకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, ప్రస్తుతం జీవో 33 ద్వారా అమలవుతున్న పదిశాతం రిజర్వేషన్‌లు కాపాడాలని, ప్రత్యేక ఎస్టీ కమిషనర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మంత్రి వర్గంలో లంబాఈలకు అవకాశం కల్పించాలని, జీవో నెంబరు 3 స్థానంలో మరో జీవోను తీసుకువచ్చి వందశాతం ఉద్యోగాలను ఏజెన్సీ గిరిజనులకు ఇవ్వాలని, ఏజెన్సీలో మెగా డిఎస్సీని ప్రకటించాలని కోరారు. సంత్‌సేవాలా మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలని, గిరిజనులకు నామనేటెడ్ పదవుల్లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.

బాగ్‌లింగంపల్లి సేవాలాల్ సేన కేంద్ర కార్యాలయంలో 'సింహగర్జన'కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవనాయక్

ప్రైవేట్‌రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్‌లు అమలు చేయాలని కోరారు. గుడిసెలు వేసుకున్న లంబాడీలకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, పెండింగ్ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో సేవాలాల్‌సేన రాష్ట్ర కన్వీనర్ సైదా నాయక్, రమేశ్ మహారాజ్, నగర అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్, శంకర్, గణపతి, నవీన్, గోవర్దన్, హంతిరామ్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య పార్కు వద్ద చిన్నారుల వాక్

బేగంపేట ఆగస్టు 31,ప్రభాతవార్త

బాల్య విద్యలో మార్గదర్శకులు, ప్రపంచవ్యాప్తంగా పాఠశాలలు అనుసరించే సూత్రాలకు ఆద్యులైన ఇటాలియన్ వైద్యురాలు, విద్యావేత్త, డాక్టర్ మరియా మాంటిస్సోరి 154వ జయంతి సందర్భంగా శనివారం నెక్లెస్ రోడ్డు, పీ.వీ.మార్గ్‌లోని సంజీవయ్య పార్కు వద్దకు చిన్నారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి వాక్‌ను నిర్వహించారు. మాంటిస్సోరి ట్రెనింగ్ అండ్ రీసెర్చ్ ట్రస్ట్ సహకారంతో అంథియా మాంటిస్సోరి ఆధ్వర్యంలో ఈ వాక్ ని నిర్వహించారు. ఈ వాక్ లో టీచ్ బై టీచింగ్ నాట్ బై కరెక్టింగ్, శాంతికి విద్య ఓ మంచి ఆయుధం సమాజ అభ్యున్నతికి చిన్న నాటి విద్య ఓ మంచికి ఎలా ఆలోచించాలి అని విద్య ఉండాలి కానీ ఏమి ఆలోచించాలని కాదు అని ప్రదర్శించే ప్ల కార్డులు పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా అంథియా మాంటిస్సోరి మాట్లాడుతూ స్త్రీలపై వివక్ష కొనసాగే 19వ శతాబ్దం చివరలో మరియా మాంటిస్సోరి తన పేరును కలిగి ఉన్న విద్యా విధానాన్ని అభివృద్ధి చేసిందని, పిల్లల మేధో సామర్థ్యాలకు అనుగుణంగా విద్యాభ్యాసం చేసే వాతావరణంలో వారు మరింత మెరుగ్గా నేర్చుకుంటారని డాక్టర్ మరియా విశ్వసించేవారన్నారు. ఆమె జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ వాక్ లో నగరంలోని 21పాఠశాలలక చెందిన దాదాపు 900మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన గంగాధర్‌కు సత్కారం

పదవీ విరమణ పొందిన జి.గంగాధర్‌కు జ్ఞాపిక ప్రధానం చేస్తున్న పిసిబి మెంబర్ సెక్రటరీ జి.రవి

హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ జి.గంగాధర్ శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సనత్‌నగర్‌లోని పిసిబి ప్రధానకార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిసిబి మెంబర్ సెక్రటరీ జి.రవి మాట్లాడుతూ గంగాధర్ అందించిన సేవలను కొనియాడారు. గంగాధర్‌లాగా ప్రతి ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. గంగాధర్ తన విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ చేసిన గంగాధర్ మాట్లాడుతూ తన పదవీకాలంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో అనుభవాలను, జ్ఞాపకాలను పంచుకున్నారు. తన హయాంలో సహకరించిన అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్‌ను శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ బి.రఘు, సీనియర్ సామాజిక శాస్త్రవేత్త డబ్ల్యు.జి.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

కార్మికులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తా : చంద్రశేఖర్

నార్సింగి, ఆగస్టు 31 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటో వార్డులో పని చేసే కార్మికులందరికి అన్ని విధాలుగా అండగా నిలుస్తానని కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం కార్మికులకు రేయిన్ కోట్, సబ్బులు, నూనెలు, చెప్పులు తదితర వస్తువుల కిట్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎండ, వాన, చలిలను లెక్క చేయకుండా కార్మికులు శ్రమిస్తుండడం వల్లనే పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. సకాలంలో మంచినీరు, కరెంటు సరఫరా జరుగుతుందన్నారు. కార్మికులు ఒక్క వారం తమ విధులకు దూరంగా ఉంటే మన పరిసరాలన్నీ దుర్గంధంగా మారుతాయని, అంటు వ్యాధులతో మనం అవస్థలపాలవుతామన్నారు. పారిశుద్య కార్మికులను గౌరవంగా చూడాలని తెలిపారు. కార్మికులకు ప్రభుత్వం నుంచి మరిన్ని సౌకార్యలు కల్పించాలని నావంతుగా డిమాండ్ చేస్తున్నానని చంద్రశేఖర్ వివరించారు.

వేద ఐఐటి శిక్షణకు ఎంపికైన ఆరుగురు ఎంజిఐటి విద్యార్థులు



వేద ఐఐటి, ఎంబెడ్డెడ్ సిస్టమ్ డిజైన్ శిక్షణకు ఎంపికైె ఎంజిఐటి విద్యార్థుల దృశ్యం

నార్సింగి, ఆగస్టు 31 ప్రభాతవార్త : గండిపేటలోని ఎంజిఐటి కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు వేద ఐఐటి నిర్వహిసునతన్న ఎల్ఎస్ఐ, ఎంబెడ్డెడ్ సిస్టమ్ డిజైన్ శిక్షణకు ఎంపికయ్యారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సమాయతం చేసే కార్యక్రమంలో భాగంగా జెఎన్‌టియు హైదరాబాద్‌చే ఆమోదింపబడిన వృత్తి పరమైన శిక్షణ కార్యక్రమానికి రెండు విడుతలుగా నిర్వహించిన పరీక్ష ద్వారా ఎంపికయ్యారు. ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులను సంస్థ ప్రతినిధులు ఎంపిక చేసుకున్నారు. విద్యార్థులు మొదటి సెమిస్టర్‌లో శిక్షణను, రెండవ సెమిస్టర్‌లో ఇంటర్న్‌షిప్‌లలో ఉత్తీర్ణత సాధించి తమ గ్రాడ్యుయేషన్‌ను పూర్తి చేస్తారు. వేద ఐఐటికి ఎంపికైన ఆరుగురు విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఎస్‌పి.సింగ్ తదితరులు అభినందించారు.

అక్రమ నిర్మాణాలపై కొరడా

నిజాంపేట్, ఆగస్ట్ 31, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 186, ఇంద్రన్న కాలనీలో గత కొన్ని రోజులుగా అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్న సమాచారం అందుకున్న నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం ఉదయం అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న ప్రదేశానికి చేరుకొని కొన్ని అక్రమ నిర్మాణాలను తూతూ మంత్రంగా కూల్చివేశారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్స్పెక్టర్ సీతయ్య

కార్యక్రమంలో పాల్గొన్న చిక్కడపల్లి ఇన్స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య,

చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:

విద్యార్థినీ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ విద్యపై దృష్టినిసారించాలని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి వివిస్టీ ఫంక్షన్ హాల్‌లో న్యూ ఎరా కళాశాల అకాడమి అధినేత డాక్టర్ శ్రీభాష్యం శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య హాజరై ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకుకెళ్లాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు అవసరమైన సలహాలు అందిస్తూ తమ లక్ష్యసాధనకు కృషిచేసే విధంగా దిశానిర్దేశం చేయాలన్నారు. ప్రముఖ చార్టర్డ్ ఎకౌంటెంట్ పి.జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని, కష్టడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన నృత్యప్రదర్శనలు అందరిని అలరించాయి.

తెల్లరేషన్ కార్డు లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ పట్ల హర్షం

చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త: జనవరి ఒకటవ తేదీ నుంచి తెల్లరేషన్ కార్డు లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం చిక్కడపల్లిలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జనవరి నుంచి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యంతో పాటు సబ్సిడీపై గోధుమలు పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టించే వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు డీలర్‌షిప్ రద్దుచేయాలని, హాస్టల్స్, స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడంతో పాటు పేద విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమం కొనసాగుతోందన్నారు.

సేవా దృక్పథంతో పనిచేసి మంచిపేరు గడించాలి : ఎమ్మెల్యే

నిజాంపేట్, ఆగస్ట్ 31, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విష్ డెంట్ డెంటల్ క్లినిక్‌ను శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులు సేవాదృక్పథంతో మంచి చికిత్సను అందించినప్పుడే సమాజంలో మంచి పేరును గడిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, శివారెడ్డి, దశరథ్, డాక్టర్ విష్ణుప్రియ చెరుకూరి తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి శ్రీవారి ఆలయాన్ని దర్శించుకున్న అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి

చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:

కలియుగ ప్రత్యక్షదైవం చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న సందర్భంగా ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను అందించి వేదపండితుల దివ్య ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయం ప్రత్యేకతలను, విశేషాలను, ప్రాముఖ్యతను ఈవో రామాంజనేయులు వివరించారు.

చిన్నారునికి ఆర్థిక సాయం అందజేత

నిజాంపేట్, ఆగస్ట్ 31, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ వాసులు ధనుంజయ్ కుమారుడు (6) గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతు చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక స్తోమతలేక శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డిని సంప్రదించారు. వెంటనే హన్మంత్‌రెడ్డి స్పందించి తనవంతుగా ఆర్థికసాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెహెచ్‌ఆర్ సేవాదళ్ సభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తమవంతు సాయం ఈ 9666685869 నంబర్‌కు ఫోన్‌పే ద్వారా సాయం అందించగలరని కోరారు.

చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చాలి : కొంతం దీపిక

కంటోన్మెంట్, ఆగస్టు 31 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటుక్రీడా రంగాలో ప్రతిభకనబర్చాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. గీతాంజలి ఒలింపియాడ్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ లిటరరీ కాంపిటీషన్ పోటీల వేడుకలకు అమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ వంటి పోటీలలో ప్రతిభకనబర్చిన విద్యార్ధులకు దీపిక చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

బంజారాహిల్స్‌లో జరిగిన తెలంగాణ లీడర్ షిప్ అవార్డులతో దెవెందర్ కుమార్, అంకిత్, అగ్రవాల్, తదితరులు

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు : ఎస్ఈ సోమిరెడ్డి

చార్మినార్, ఆగస్టు 31 ప్రభాతవార్త : పాతబస్తీ వస్త్రాల మార్కెట్లలో వ్యాపారులకు విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టిజిఎస్‌పిడిసిఎల్ సౌత్ జోన్ ఎస్ఈ సోమిరెడ్డి తెలిపారు. వస్త్రాల వ్యాపారానికి ప్రసిద్ది గాంచిన పాతబస్తీ రికాబ్‌గంజ్ లోని వస్త్రాల మార్కెట్లను ఆయన శనివారం సాయంత్రం సందర్శించారు. మార్కెట్లలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను ఆయన చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్, ఎడిఇ విజయ్ కుమార్ కులకర్ణితో కలిసి పరిశీలించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు వద్ద కంచెలను ఏర్పాటు చేయాలని, కొన్ని చోట్ల కొత్త విత్యుత్ స్తంభాలను నెల కొల్పాలని ది హైదరాబాద్ కట్ పీస్ క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్ఈ సోమిరెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బస్తీలోని వస్త్రాల మార్కెట్లలో విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఎస్ఈ సోమిరెడ్డి మదీనా సమీపంలోని చార్మినార్ సెక్షన్ విద్యుత్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీలు చేశారు. పాతబస్తీకి మొదటి సారి విచ్చేసిన ఎస్ఈ సోమిరెడ్డికి

కార్యక్రమంలో పాల్గొన్న సౌత్ జోన్ ఎస్ఈ సోమిరెడ్డి, చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్, చార్మినార్ ఎడిఇ విజయ్ కుమార్ కులకర్ణి,

ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు సునీల్ కుమార్, శేష్ అగర్వాల్, ఎం.సునీల్ అగర్వాల్, చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్, టెక్నికల్ డిఇ మహ్మద్ ఫర్హత్ అలీ, చార్మినార్ ఎడిఇ విజయ్ కుమార్ కులకర్ణి, చార్మినార్ ఎఇ మహ్మద్ జాఫర్, కాంట్రాక్టర్ మహ్మద్ అయూబ్ ఖాన్, మహ్మద్ షకీల్‌తో పాటు పలువురు పాల్గొన్నాం

బేగంపేట విమానాశ్రయం డైరక్టర్ పి.కె హజారీ పదవీ విరమణ

బేగంపేట ఆగస్టు 31,ప్రభాతవార్త

బేగంపేట విమానాశ్రయంలో గడచిన మూడు సంవత్సరాలుగా డైరక్టర్ గా సేవలు అందించిన పీ.కే.హజారీ శనివారం పదవీ విరమణ చేసారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ బేగంపేట విమానాశ్రయం ఉద్యోగులు వీడ్కోలు సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరుదు వి.రావు, మరియూ విమానాశ్రయ ఉద్యోగులు పీ.కే.హజారీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బేగంపేట విమానాశ్రయం నూతన జనరల్ మేనేజర్, ఎయిర్‌పోర్ట్ డైరక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వరుదు వి.రావు మాట్లాడుతూ బేగంపేట విమానాశ్రయానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. అలాంటి విమానాశ్రయంలో సేవలందించిన పీ.కే. హజారీని తాను అభినందిస్తున్నానన్నారు. ఈ విమానాశ్రయం వివిఐపీల రాకపోకలతో ఎంతో బిజీగా ఉంటుందని ఇలాంటి చోట బాధ్యతలు నిర్వర్తించడం ఎంతో జాగ్రత్తతో కూడిన అంశమన్నారు. మూడేళ్ల హయాంలో ఉద్యోగులతో సన్నిహిత సంబంధాలు నెరిపి అందరి ఆదరాభిమానాలు చూరగొన్న పీ.కే.హజారీ తన శేషజీవితాన్ని ఆనందంగా

బేగంపేట విమానాశ్రయం డైరక్టర్ గా పదవీ విరమణ చేసిన పీ.కే.హజారీ దంపతులను సన్మానిస్తున్న నూతన డైరక్టర్ వరుదు వి.రావు, ఉద్యోగులు.

గడపాలని తామంతా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పీ.కే.హజారీ మాట్లాడుతూ బేగంపేట విమానాశ్రయంలో తన సిబ్బంది సహకారంతోనే తాను మూడేళ్ల పాటు సేవలు అందించగలిగానన్నారు. అందరి సహకారాన్ని తాను గుర్తుంచుకుంటానన్నారు. తనపై ప్రేమాభిమానాలు చూపిన ప్రతి ఉద్యోగికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరుదు వి.రావుకు కూడా ఉద్యోగులంతా తమ సహకారాన్ని అందించాలని కోరుతూ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు గోపకుమార్, కే ఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా తెలంగాణ ప్రగతిశీల మహిళా సంఘం ఏడవ రాష్ట్ర మహాసభలు

మహాసభనుద్దేశించి ప్రసంగిస్తున్న ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ

ధర్నాచౌక్, ఆగస్ట్ 31, ప్రభాతవార్త: తెలంగాణ ప్రగతిశీల మహిళా సంఘం ఏడవ రాష్ట్ర మహాసభలు విజయవంతంగా నిర్వహించారు. శనివారం వివిస్టీ నుండడి ఇందిరాపార్కు వరకు భారీ ప్రదర్శనగా కళాకారుల డప్పుల దరువులు, నృత్యాలు, నినాదాలతో కవాతు కొనసాగింది. అనంతరం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనూ దేశంలోనూ మహిళల గొంతు నొక్కే ప్రయత్నాలు ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం అయిన మనువాద భావజాలాన్ని దేశంపై రుద్దుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో నిర్భయ హత్యాచారం సందర్భంలో పోరాడి నిర్భయ చట్టం తెచ్చుకున్నప్పటికీ మహిళలపై లైంగిక వేధింపులు ఆగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ మహిళా డాక్టర్ హత్యను కూడా రాజకీయం చేస్తూ సరైన చర్యలు తీసుకోవటం లేదని ధ్వజమెత్తారు. మహిళలను అణచాలంటే లైంగిక దాడే పరిష్కారం అనే విధంగా పితృస్వామ్యం పెట్రేగిపోతోందని అన్నారు. రైతు చట్టాలను తిప్పి కొట్టాం కానీ నాలుగు కార్మిక చట్టాలతో ఈ ప్రభుత్వం ముందుకు వస్తోందని, దానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ అధ్యక్షత వహించగా వక్తలుగా ఎం.లక్ష్మి, అందే మంగ, అరుణ ఐఎఫ్‌టియూ నాయకులు జి.అనసూయ, డాక్టర్ పిట్లా సరిత, ఎం.జ్యోతి, పీఓడబ్ల్యూ నాయకులు ఆర్.సీత, జే.హరిత, గీత, ఎన్.కావేరి తదితరులు పాల్గొన్నారు.

హరికథ తెలుగు భాషకు ప్రాచీన సంపద : డాక్టర్ కె.వి.రమణాచారి

చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త: హరికథ తెలుగు భాషకు మాత్రమే సొంతమైన ప్రాచీన కళా సంపద అని ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో హరికథా పితామహులు, బహుభాషా కోవిదులు ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతోత్సవ కార్యక్రమం గానసభ నిర్వహణలో తెలంగాణ హరికథా కళాకారుల సంఘం సంయక్త ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ ఆదిభట్ల నారాయణదాసు ఆరంభించిన హరికథ మహాగాన యజ్ఞం శతాబ్దిపైగా కొనసాగుతూ ఈనాటికీ ఎందరికో ఆ కళ ఉపాధినిస్తోందన్నారు. నారాయణదాసు బహుభాషలలో పండితుడు, సంగీత సాహిత్యాలలో అపార జ్ఞాననిధి అని వివరించారు. హరికథ, బుర్రకథ, నాటకం వంటి ప్రాచీన కళారూపాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ జానపద, శాస్త్రీయ, కళానరపదర్శనలు ఎవరు నిర్వహించినా 365 రోజులు గానసభలోఇ ఆడిటోరియంలలో సందర్భాన్ని బట్టి

ఆదిభట్ల నారాయణదాసు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి, కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు

ఒకటి ఉచితంగా ఇస్తామన్నారు. కిన్నెర సంస్థస్థాపకులు మద్దాళి రఘురామ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వారం రోజుల పాటు తమ సంస్థ హరికథా సప్తాహం ఇర్వహిస్తున్న విశేషాలు తెలిపారు. అంతకుముందు చిరంజీవాచార్యులు భాగవతార్ 'శ్రీకృష్ణరాయబారం' హరికథాగానం అద్భుతంగా నిర్వహించగా, తారక్ మృదంగంపై, శశిభూషణ్‌రావు వాయులీనంపై వాద్యసహకారాన్ని అందించారు.

విద్యార్థులకు విద్య, సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలి : ఎంపి విశ్వేశ్వరరెడ్డి



ప్రారంభోత్సవంలో కార్పొరేటర్లు, స్కూల్ యాజమాన్యంతో కలిసి పాల్గొన్న ఎంపి విశ్వేశ్వరరెడ్డి

గచ్చిబౌలి, ఆగస్టు 31 ప్రభాతవార్త

విద్యార్థులకు విద్యతో పాటు చిన్నతనం నుంచే సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించి పరిపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి సూచించారు. ఉపాధ్యాయులు విద్యను వ్యాపారంగా కాకుండా ఓ ఉన్నతమైన సేవగా భావించాలని అభిప్రాయపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లోసమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ఎంపి విశ్వేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సమాజానికి విద్యను అందించి చైతన్యవంతం చేయడం గొప్ప విషయమన్నారు. మూస పద్ధతి విద్యా విధానానికి స్వస్తి చెప్పి విద్యార్థుల్లో ఏదైనా సాధించగలం అనే నమ్మకాన్ని కలిగించేలా విద్యాబోధన కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు చదువులో ఉత్తమంగా రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటే ఉపాధ్యాయుల కష్టానికి తగిన ఫలితం దక్కుతుందని, విద్య నేర్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు గుర్తింపు తీసుకువచ్చే విధంగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వి.గంగాధర్‌రెడ్డి, రాగం నాగేందర్‌యాదవ్, రావుల శేషగిరి, బిజెపి శేరిలింగంపల్లి ఇంచార్జ్ ఎం.రవికుమార్‌యాదవ్, స్కూల్ డైరెక్టర్లు సుచిత, కిరణ్‌కుమార్, పవన్‌లతో పాటు హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్, నాయకులు మిరియాల రాఘవరావు, లక్ష్మినారాయణరావు, జనార్థన్‌రెడ్డి, రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుచితారావు తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి సర్కిల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

శేరిలింగంపల్లి, అగస్టు 31 ప్రభాతవార్త

శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటి కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ముకుంద్‌రెడ్డిని పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి డిప్యూటి కమిషనర్‌గా నియమితులైన సందర్భంగా ముకుంద్‌రెడ్డిని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పచ్చని మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిప్యూటి కమిషనర్‌తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ అభివృద్దిపనులు, పెండింగ్‌లో ఉన్న పలు పనులపై చర్చించారు. ఈ విషయమమై కమిషనర్ ముకుంద్‌రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని శాఖల అధికారులతో గచ్చిబౌలి డివిజన్ సమగ్రాభవృద్ది కోసం ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుందామని హామీ ఇచ్చినట్లు గంగాదర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డిజిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, సీనియర్ నాయకులు శేఖర్, రాజు, పల్లపు చంద్రమౌళజ, సుమన్, మన్నె రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లో మాస్టర్ చెఫ్ కాంటెస్టెంట్ యోగితా నగరాను సత్కరిస్తున్న జలీల్ ఆగ్రోజ్, తదితరులు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 31, ప్రభాతవార్త: సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని 6 మంది లబ్దిదారులకు రూ.2 లక్షల 63 వేల రూపాయిల సిఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దారాసింగ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు,జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు కిరణ్, మాజీ యంపిటిసి శంకర్, రాములు నాయక్, సీనియర్ నాయకులు ఉప్పరి మల్లేశం, ఆనందరావ్, మదనంతాపూర్ చవాన్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ.. మండల వ్యవసాయాధికారులు సర్వే

రైతులు నుండి వివరాలు సేకరిస్తున్న ఏఓ శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు, ఆగస్టు30, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రూ.2లక్షల రుణమాఫీలో అర్హత ఉండి మాఫీ కాని రైతుల వివరాలను శనివారం మండల వ్యవసాయాధికారులు సర్వే నిర్వహించారు. మండల పరిధిలోని మంగళపల్లి, చింతలపల్లి గ్రామాల్లో ఏఈఓ శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో అధికారులు పర్యటించి రుణమాఫీ కొరకు ఎదురుచూస్తున్న రైతుల వివరాలను తెలుసుకున్నారు. కుటుంబ నిర్ధారణ, బ్యాంక్‌లో ఉన్న రుణం, వంటి వాటి వివరాలను సేకరించారు. రైతుల్లో ఉన్న అపోహలు, అభిప్రాయభావాలను సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏఓ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సోమవారం మండల పరిధిలోని కోనాపూర్, సీతారాంనగర్ తండా గ్రామాల్లో పర్యటించి కుటుంబనిర్ధారణ వివరాలను సేకరిస్తున్నారు. రుణమాఫీ కాని రైతులు అందుబాటులో ఉండి వివరాలు ఇవ్వాలని సూచించారు.

ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకి సేవ

ఆలయంలో పల్లకి సేవలు చేస్తున్న భక్తులు

షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 31, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సోలిపూర్ శివారులో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా శనివారం స్వామి వారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాన్ని పల్లకిలో మోస్తు శ్రీ రామ జయరామ, జయ జయ రామ అంటూ భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి ఆటపాటలతో భజనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి రావు, రాఘవేంద్ర ఆచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన రామచంద్రయాదవ్ మంజుల దంపతులు ఆలయానికి విచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలంగౌడ్ అన్నదానం చేసిన దంపతులను, ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేసిన భక్తులను ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంతరావు, అన్నారం రమూగౌడ్, గడ్డమీద రమేష్‌మ దిరాజ్, శ్రీశైలంయాదవ్, రఘునందన్‌రెడ్డి, లక్ష్మణ్, బచ్చన్న, కిషన్‌నాయక్, రాఘవేందర్, సుప్ప నర్సింలు, శ్రీనివాస్, నారాయణ, వీర్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

38వ సారి రక్తదానం చేసిన కార్మిక నేత ప్రభాకర్ రావు

రక్తదానం చేస్తున్న ప్రభాకర్ రావు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 31) : మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామానికి చెందిన శివ ముదిరాజ్ ఈనెల 27వ తేదీన రాజాపూర్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. శనివారం అత్యవసరంగా శస్త్రచికిత్స నిమిత్తం బీ నెగిటివ్ రక్తం కావాల్సి రాగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకరను సంప్రదించగా ఎస్‌వీఎస్ హాస్పిటల్‌కు వెళ్లి రక్తదానం చేశారు. 38వ సారి రక్తదానం చేసిన కార్మిక నేత పినపాక ప్రభాకర్ రావు పలువురు అభినందించారు.

ఘనంగా విశ్వభారతి జూనియర్ కళాశాల కల్చరల్ ఫెస్ట్

ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 31) : తల్లిదండ్రుల ఆశయాలను అనుగుణంగా విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విశ్వభారతి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఎన్నో కలలుకని తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని అన్నారు. కాబట్టి విద్యార్థులు ఇప్పుడు నిర్లక్ష్యంతో ఉంటే జీవితాంతం ఇబ్బంది పడతారని, కావున క్రమశిక్షణతో బాధ్యతగా పోరులు ఎదగాలని అన్నారు. ఆదేవిధంగా చెడు వ్యసనాలకు లోను కాకుండా విద్యార్థులు ఉన్నత లక్ష్యం వైపు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. దీంతో పాటు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ఇంటర్ విద్యారంగంలో మంచి ఫలితాలు సాధిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని, బోధనా సిబ్బందిని ఆయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ వి.శివకుమార్, కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ

ప్రోటోకాల్ ఉల్లంఘన..వేదికపై పార్టీల నేతలు

కార్యకర్తలతో కిక్కిరిసిన హాలు..లబ్దిదారులకు ఇబ్బందులు

ఘట్‌కేసర్, ఆగస్టు 31, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం లబ్దిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ పథకం కింద ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, ఘట్‌కేసర్ రూరల్ మండలానికి సంబంధించి మొత్తం 49 మందికి చెక్కులు మంజూరు అయ్యాయి. ఈమేరకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు విచ్చేసి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి ఆడపిల్ల పెళ్లిళ్లకు ప్రభుత్వం కెఎల్, ఎస్ఎం పథకం ద్వారా లబ్దిదారులకు రూ.1,00,116లు చొప్పున ఆర్థిక సాయంగా అందిస్తున్నది. లబ్దిదారులకు చెక్కులు మంజూరు చేసి కొన్ని నెలలు గడుస్తుండటంతో రాజకీయ కారణాలతో పంపిణీ చేయకుండా ఆలస్యం చేసినట్లుగా తెలుస్తోంది. కాగా చెక్కుల పంపిణీ వేదికపై అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే ఉండి లబ్దిదారులకు అందజేయాల్సి ఉండగా ప్రోటోకాల్ ఉల్లఘించారు. సమావేశపుహాలులో రెవెన్యూ అధికారుల అజమాయిషీ లేకపోవడంతో రాజకీయపార్టీల కార్యకర్తలు ఇష్టానుసారంగా లోపలికి ప్రవేశించి కుర్చీలలో కూర్చున్నారు. దీంతో సమావేశం హాలు అధికారులకు నిలబడే స్థలం కూడా లేక కిక్కిరిసిపోయింది. ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ కూడా వేదికపై కుర్చొని చెక్కులను అందజేయడం విమర్శలకు తావిచ్చింది. బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో వచ్చి లబ్దిదారులు కుర్చోవడానికి, రాకపోకలకు ఇబ్బందులు కల్గజేశారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు వజ్రేశ్‌యాదవ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు ఆయా పార్టీల కార్యకర్తలు పాల్గొనడంతో మండల కార్యాలయం పార్టీ సమావేశాని న్న తలపించింది. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్య యాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మండల ప్రత్యేకాధికారి-డిఆర్‌డిఓ సాంబశివరావు, ఇంచార్జ్ తహశీల్దార్ టి.రాజేందర్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రమేశ్, ప్రధాన కార్యదర్శులు రాధాకృష్ణ, కొండల్‌రెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, అంజనేయులు, సాయిరెడ్డి, మహేశ్, సొసైటీ డైరక్టర్ ధర్మారెడ్డిమాజీ ఎంపిటిసీలు, మాజీ సర్పంచులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీరు సరఫరా చేసే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

షాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన దూసరికుంట తండాలో అక్రమంగా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్న వ్యక్తి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దూసరకుంట తండావాసులు శనివారం తహసీల్దార్ అన్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తండావాసులు మాట్లాడుతూ....తండాకు చెందిన విస్లావత్ కిషన్ తన పొలంలోని బోరుబావి నుండి నీటిని పారిశ్రామికవాడలో పలు కంపెనీలకు రోజుకు 50ట్యాంకర్లు అమ్ముకుంటున్నాడు. దీని ద్వారా మిగిత రైతుల బోరుబావిలో నీటినిల్వ తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తండాలో నుండి వాటర్ ట్యాంకర్ అతివేగంగా వెళ్లడం ద్వారా రోడ్లన్ని పాడై, డ్రైనేజీ పాడవుతుందన్నారు. కావున అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తండావాసులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తండావాసులు గోపాల్‌నాయక్, సేవ్య, చందు, మోహన్, శంకర్ తదితరులు ఉన్నారు.

సహృదయ శీలి ఎంపీడీవో శరత్ చంద్రబాబు

మాజీ జడ్పీటీసీ పి.వెంకట్‌రాంరెడ్డి



రిటైర్డ్ ఎంపీడీవో శరత్ చంద్రబాబును సన్మానిస్తున్న వెంకట్‌రాంరెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 31) : ప్రభుత్వ ఉద్యోగిగా ఎన్నో ఏళ్ళ తరబడి ప్రజలకు చక్కని సేవలను అందించి పదవీ విరమణ పొందుతున్న బాలానగర్ ఎంపీడీవో దండు శరత్ చంద్రబాబును సహృదయ శీలిగా ఫరూఖ్‌నగర్ మాజీ జెడ్పీటీసీ పి. వెంకట్‌రాంరెడ్డి కొనియాడారు. శనివారం దండు శరత్ చంద్రబాబు పదవీ వివరణ సందర్భంగా బాలానగర్ మండల కార్యాలయానికి వెళ్ళి ఆయనను శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఎంపీడీవోల సంఘం నాయకులు భీష్మ రామకృష్ణ, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న దండు శరత్ చంద్రబాబు విధి నిర్వహణలో ఎలాంటి మచ్చ లేకుండా పూర్తి ఉద్యోగాన్ని చేశారని అన్నారు. ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు మరోవైపు సామాజిక బాధ్యతలతో లయన్స్ క్లబ్ ద్వారా, అదేవిధంగా ఆధ్యాత్మిక రీతిలో దేవాలయాలకు విరాళాల రూపంలో ఎన్నో సేవలు చేశారు. ఎంపీటీసీల సంఘం రాష్ట్ర నాయకులు బీష్మ రామకృష్ణ మాట్లాడుతూ శరత్ చంద్రబాబు లాంటి అధికారులు ఈ సమాజంలో అరుదుగా ఉంటారని పేర్కొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మేడ్చల్, ఆగస్టు 31. ప్రభాతవార్త : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యసాధన కోసం కృషి చేయాలని మేడ్చల్ ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎసిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు ఈ వయసులో చెడుకు ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని ఏది మంచి ఏడి చెడు అని విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్‌లో పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, అనుకున్న లక్ష్యాలను చేరుకునే విదంగా పట్టుదలతో ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సిఐ సత్యనారాయణ, కళాశాల కరస్పాండెంట్ కమలాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ దేవరాజ్, యాజమాన్య సభ్యులు గనేష్, సత్యనారాయణ, మంజుల, ప్రకాష్, రామ్ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

బైండోవర్ కేసులు ఎత్తివేయాలి

మాడ్గుల, ఆగష్టు31, ప్రభాతవార్త: తమ భూమి లాకుని తమపైనే బైండోవర్ కేసులు పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు మాడ్గుల అంబెద్కర్, పూలే విగ్రహాల వద్ద భాదితులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కోరుకోరు ముత్తయ్యకు ఆరు సంతనం కాగా వారి ఆస్తిలో సర్వే నెంబర్193,194లో బాగా పరిష్కరం కాకుండానే 1.20గుంటల పోలం వారిలో ఒక్క కుమారుడు వెంకటయ్య మరియు వారి కుటుంబ సభ్యులు అక్రమంగా అప్పటి విఆర్ఓ సీతరాంరెడ్డితో అదనంగా పట్టా చేయింకున్నారు. ఈ విషయంపై మాడ్గుల తహసీల్దార్ ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. పోలంలో అక్రమంగా రాయికడీలు నాటి ముళ్ల కంచె వేయశారని ఇబ్రహీంపట్నం ఎసిపి ఫిర్యాదు చేయగా తమపైనే 13మంది రైతులపై బైండోవర్ కేసులు నమోదు చేశారని రైతులు కోరుకోరు అంజయ్య, దయకర్, శ్రీను, మత్తయ్య, అల్లాజీలు వాపోయారు. తమపై నమోదు చేసిన బైండోవర్ కేసులు ఎత్తివేయాలి కోరారు.

విద్యార్థుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేదిలేదు

- ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల నాయకులు

గురుకుల పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు.

షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 31, (ప్రభాతవార్త) : ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు అన్నంలో పురుగులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తే వారిపట్ల అమానుషంగా ప్రవర్తించిన తీరు బాధకరమని, విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తే సహించేదిలేదని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు. పాలమాకుల కస్తూర్బా విద్యాలయాంలో జరిగిన సంఘటనకు సంఘీభావంగా విద్యార్థులకు మద్దతుగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిలు పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థి సంఘాల నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ... విద్యార్థుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకోమని, అందుకు బాధ్యులైన కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుందామని పాఠశాలను సందర్శిస్తే విద్యార్థులను గదుల్లో పెట్టి తాళం వేస్తున్నారని, బయట వారికి ఏమైన చెపితే టీసీ ఇచ్చి పంపిస్తామని విద్యార్థులకు బయబ్రాంతులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. గురుకుల విద్యాలయాల్లో పేద విద్యార్థులు చదువుకుంటారని, అలాంటి వారిపై ఇలా వ్యవహరించడం బాధకరమైన విషయమని, వారు చదువుకోవడమే తప్పు అన్నట్లు ఇక్కడి నిర్వహకులు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా విద్యార్థుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి శివ, విద్యార్థి సంఘం నాయకులు సంతోష్‌నాయక్, నరేష్, ఆమేర్, రమేష్ పాల్గొన్నారు.

సీజిఆర్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి

కడ్తాల్, ఆగష్టు 31 ప్రభాతవార్త : కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో ఎన్విరాన్మెంట్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ అయిన ఎర్త్ సెంటర్‌లో రాజ బహదూర్ వెంకటరమణరెడ్డి ఉమెన్స్ కాలేజ్ నారాయణగూడ విద్యార్థులు ఎర్త్ సెంటర్‌లో పర్యావరణ అనుకూలంగా అనేక విషయాలపై తెలుసుకున్నారు. కార్యక్రమంలో సుస్థిర అభివృద్ధి, పర్యావరణ అనుకూల జీవన విధానంపై లీల లక్ష్మారెడ్డి సంస్థ అధ్యక్షురాలు విద్యార్థులతో పంచుకున్నారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ స్వచ్ఛతపై జెఎస్ఆర్ అన్నమయ్య క్లుప్తంగా వివరించారు. ఔషధ మొక్కల గురించి పూర్తి వివరణ ఇచ్చారు. తదనంతరం విద్యార్థులందరికి నేచర్ వాక్‌లో భాగంగా అడవిలోనికి తీసుకువెళ్లి అక్కడి పరిస్థితులను విద్యార్థులకు రజనీకాంగ్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఆర్‌బివిఆర్ఆర్ ఫ్యాకల్టీ డా.ఎ.రజిని, హెచ్‌డి, డా.ఎ. కవిత, డా. రావికిరణ్, రిమా, విద్యార్థులు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలసభ భవితకు సోపానం



బాలసభలో పాల్గొన్న విద్యార్థులు

కడ్తాల్, ఆగష్టు 31 ప్రభాతవార్త : పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం బాలసభ నిర్వహించారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలసభ ఏర్పాటు చేయగా, విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది. బాలసభలో విద్యార్థులు డీఈఓ, ఎంఈఓ, హెచ్‌ఎంలుగా వ్యవహరించి పలు అంశాలపై ప్రసంగించారు. ఆటపాటలతో సందడి చేశారు. హాస్యకథలతో సభలో నవ్వులు పూయించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వందే మాతరం ఫౌండేషన్ ప్రతినిధి శ్రావ్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఎస్‌సీఆర్ మజ్దూర్‌యూనియన్‌లో చేరికలు

ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త: దక్షణ మధ్య రైల్వే కార్మిక సంఘం ఎస్‌సీ, ఎస్‌టీ, సంఘం ఆఫీస్ బేరర్, క్రీయాశీలక సభ్యులు మజ్దూర్ యూనియన్‌లో చేరారు. ఘట్‌కేసర్‌లో జరిగిన బ్రాంచ్ 5వ బీఈసీ కార్యక్రమంలో దక్షణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిహెచ్.శంకర్‌రావు, డివిజన్ కార్యదర్శి పి.రవీందర్‌ల సమక్షంలో వారు చేరారు. ఎస్‌సీ, ఎస్‌టీ కోశాధికారి ఎం.శ్రీకాంత్, విజయ్‌కుమార్ రంజన్, ఆక్టివ్ సభ్యులు పి.సంతోష్, ఎస్ అండ్ టి టెక్నికల్ విభాగం ఘట్‌కేసర్ బ్రాంచీలో చేరారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పి.రవీందర్, బ్రాంచ్ చైర్మన్ టి.విజయ్‌కుమార్, బ్రాంచ్ కార్యదర్శి బొల్లెపల్లి శ్రీనివాస్, ఆఫీస్ బేరర్లు ఎ.ప్రవీణ్‌కుమార్, బి.హరికృష్ణ, ఆకుల శ్రీనివాస్, ఆర్ఎస్.కిరణ్, సిహెచ్.అన్నపూర్ణ, వై.వెంకటేశ్వర్లు, ఎం.వేణు, వి.అశోక్, కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు

ఘట్‌కేసర్, ఆగష్టు 30, ప్రభాతవార్త: విద్యార్థులు స్వీయప్రేరణ కల్గిఉండటం ద్వారా అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి వీలు ఉంటుందని జెఎన్‌టీయూహెచ్ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆశారాణి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ ఆశారాణి ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం ద్వారా విజయవంతమైన కెరీర్ మార్గం నిర్దేశం అవుతుందన్నారు. సంస్కృతి గ్రూపు విద్యాసంస్థల చైర్మన్ ఎవి.రమణారెడ్డి మాట్లాడుతూ నిరంతరం మెరుగుదల, విజయాన్ని నిర్ధారించడానికి అధ్యాపకులు, సంస్థ నుంచి క్రమం తప్పకుండా ఫీడ్ బ్యాక్ తీసుకోవడం చేయాలన్నారు. కళాశాల డైరక్టర్ డాక్టర్ ఎం.రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ కార్యక్రమాలు, వనరుల ద్వారా విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి సంస్థ కట్టుబడి ఉందన్నారు. గౌరవ అతిధి ఎడిఆర్ఐఎస్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ నోవాలిన్ జాకబ్‌తో పాటు ప్రిన్సిపాళ్లు, ఆయా విభాగాధిపతులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య ప్రాధాన్యత, కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేశారు. సందర్భంగా ముఖ్యఅతిధిని చైర్మన్ సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ ఎం.రాజేశ్వర్‌రెడ్డి, కళాశాల సలహాదారులు డాక్టర్ భాగ్యరాజ్, డ్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి నీలంసింగ్, అధ్యాపకులు, 900 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకున్నది.

డబ్బులు ఇవ్వనందుకు యువకుడు అదృశ్యం

ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త: తల్లిదండ్రులు మందలించడంతో ఓయువకుడు ఇంటి వెళ్లిన పోయిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ చందుపట్లగూడకు చెందిన కంభం భాస్కర్‌రెడ్డి కుమారుడు భానుప్రకాష్‌రెడ్డి (24) తల్లిదండ్రులతో గొడవపడి ఇంటి వెళ్లి పోయి తిరిగి రాలేదు. భానుప్రకాష్‌రెడ్డి బిటెక్ పూర్తి చేసి గత రెండు సంవత్సరాలుగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. రెండు నెలల క్రితం హైదరాబాద్‌కు వెళ్లి ఏదైనా ఉద్యోగం చూసుకుంటానని, హస్టల్‌లో గాని మిత్రుని గదిలో ఉంటానని చెప్పి బైక్, లిప్టాప్‌లను తీసుకొని వెళ్లాడు. ఈనెల 25న అర్ధరాత్రి ఒంటిగంటకు నడుచుకుంటూ ఇంటి వచ్చాడు. తల్లిదండ్రులు బైక్, ల్యాప్‌టాప్ ఎదని ఎందుకు నడుచుకుంటూ వచ్చావని ప్రశ్నించగా కుదువ పెట్టినట్లు తెలిపారు. డబ్బులు ఇస్తే వాటిని తీసుకొని వస్తానని చెప్పడంతో తల్లిదండ్రులు మందలించారు. డబ్బులు ఇవ్వకపోవడంతో భాను ప్రకాష్ ఇంట్లో నుంచి వెళ్లి పోయి పోన్ స్విచ్ ఆఫ్ చేయగా అతని కోసం తల్లిదండ్రులు, బ ంధువులు అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ శేఖర్ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

ఎన్ఎన్ఆర్‌లో స్టార్టప్ ఐడీయాస్‌పై పోటీలు

ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్- ఇనిస్ట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐసీసీ) ఆధ్వర్యంలో వివిధ విభాగాల విద్యార్థులకు స్టార్టప్ ఐడీయాస్‌పై కాంపిటిషన్‌ను నిర్వహించినట్లుగా కళాశాల డైరక్టర్ డాక్టర్ సీవి.క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈపోటీలలో విద్యార్థులకు తమ సృజనాత్మకతను తమ కళాశాల విద్యార్థులకు బిజినెస్ ఐడీయాస్‌లో వ్యవస్థాపకులుగా ఎదగాలని ఉద్దేశించి కార్యక్రమం నిర్వహించినట్లుగా పేర్కొన్నారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థులు శ్రీజరెడ్డి, మధువినలకు మొదటి నగదు బహుమతి, మనస్విని, వైష్ణవిలకు రెండో బహుమతి అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమ కన్వీనర్‌గా మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ టి.రవీంద్రరెడ్డి వ్యవహరించగా గెలుపొందిన విద్యార్థులకు ఫార్మసీ విభాగం డీన్ ప్రొఫెసర్ క్రిష్ణమోహన్ చిన్నాల, మేనేజ్‌మెంట్ డీన్ టి.రవీంద్రరెడ్డి, టిపిఓ కె.శ్రీకాంత్, ఐసీసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుబ్బారావుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

కార్మికులను విస్మరిస్తే ఊరుకునేది లేదు

మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్రంరెడ్డి

ఓం లాజిస్టిక్స్ కంపనీ కార్మికుల నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి

మేడ్చల్, ఆగస్టు 31. ప్రభాతవార్త : ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న స్థానిక కార్మికులనువిస్మరించి కొత్తవారిని తీసుకుంటే ఊరుకునేది లేదని మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్రంరెడ్డి హెచ్చరించాడు. మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ పరిధిలో గల ఓం లాజిస్టిక్స్‌లో పని చేస్తున్న కార్మికులను విధులకు రానియ్యకుండా యాజమాన్యం అడ్డుకోవడంపై వారుచ్చిన ఫిర్యాదు మేరకు విక్రంరెడ్డి స్పందించారు. ఓం లాజిస్టిక్స్‌లో పని చేస్తున్న స్థానిక కార్మికులను తొలగించి ఇతరులను విధులకు తీసుకోవడాన్ని వ్యతిరేకించిన కార్మికులు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు ఫిర్యాదు చేసిన సందర్భంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్రంరెడ్డి స్పందిస్తూ గత 15 సంవత్సరాలుగా ఓం లాజిస్టిక్స్‌లో పని చేస్తున్న వంద మందికి పైగా కార్మికులను తొలగించేందుకు యత్నం చేస్తూ ఇతర రాష్ట్రాల వారిని తీసుకోవడానికి యాజమాన్యం ప్రయ్నతించడం సరికాదని ఆయన అన్నాడు. ఉద్యోగ రీత్యా కంపనీని నమ్ముకుని ఇక్కడే నివాసం ఏర్పర్చుకుని తమ జీవితాలను త్యాగం చేస్తూ పని చేస్తున్న కార్మికులను యాజమాన్యం విస్మరించడం సరికాదని ఆయన అన్నాడు. స్థానికేతరులకు అవకాశం కల్పించే యత్నంలో ఇక్కడి వారిని నిర్వీర్యం చేస్తే తీవ్ర పరినామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించాడు. పోలీసులతో కార్మికులను బయాందోళనలకు గురిచేస్తూ అరెస్టు చేయిస్తామని వారిని యాజమాన్యం బెదిరిస్తే ఊరుకునేది లేదని అన్నాడు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఎన్నో సంవత్సరాలు ఉన్న ఈ కంపనీని పూడూర్‌కు మార్చారని, ప్రస్తుతం పూడూర్ నుంచిఎల్లంపేట గ్రామానికి మార్చే ప్రయత్నం చేసి అక్కడ కొత్తవారిని తీసుకునే యత్నం చేస్తూ పాతవారిని తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ఇలాగే కొనసాగితే కంపనీ ఎదుట ధర్నా కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్‌తో పాటు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మౌలికవసతులను ఏర్పాటు చేయాలంటూ వినతి

హుస్నాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త

రాష్ట్రరోడ్డురవాణాసంస్థ పక్షాన డిపోల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో పించన్ సౌకర్యంతో పాటు మౌళిక వసతులను కల్పించాల్సిందిగాఆ కోరుతూ హుస్నాబాద్ ఆర్టీసి ఉద్యోగులుగా పదవీ విరమణ పొందిన కార్మికులు రాష్ట్రరవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలి సి వినతిపత్రం సమర్పించి వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో తమ పక్షాన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అందరూ కూర్చుండి చర్చించుకునేందుకు అవసరమైన రెండుగుంటల స్థలం తో పాటు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో తమకు కూడా పించన్ అంంచేందుకు చొరవ తీసుకోవాలని వారు వేడుకున్నారు. దీంతో పాటు తమకు రేషన్‌కార్డు, వృద్ధాప్యపించన్, ఇందిరమ్మఇళ్ళులాంటవి కేటాయించాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసివిశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముప్పిడి రాజారెడ్డి, కార్యదర్శి అక్బర్, కోశా:ధికారి బండి శంకర్, గౌరవ అధ్యక్షులు బత్తిని పాయిలుగౌడ్‌ల తో పాటు కాంగ్రెస్ నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ శివయ్య, నాయకులు చిత్తారి రవిందర్‌లు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో హైడ్రా అమలు చేయాలి

చెరువులు, కుంటలు కబ్జా చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 31,ప్రభాతవార్త : గత బిఆర్ఎస్ 10 యేండ్ల కాలంలో జిల్లాలోని చెరవులు, కుంటలు, నాళాలు కబ్జా కోరుల చేతుల్లోకి వెళ్లాయని..చెరువులు, కుంటలు,నాళాలపై విచారణ చేపట్టి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదారాబాద్‌లో అమలు చేస్తున్న హైడ్రాను సిద్దిపేట జిల్లాలో సైతం అమలు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి విన్నవించారు. బిఆర్ఎస్ పాలనలలో చెరువులు, కుంటలు కనిపించకుండా పోయాయని ఆరోపించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కబ్జాలకు గురైన చెరువు, కుంటలను కాపాడాలన్నారు. చెరువులు, కుంటలు కబ్జాలు చేసిన వారిపై చర్యలు తీసుకునేలా జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రులు పొన్నం ప్రభాక్‌గౌడ్, దామోదర రాజ నరిసింహల దృష్టికి తీసుకెళ్తామన్నారు. అవసరమైతే సిఎం దృష్టికి సైతం తీసుకెళ్లామ న్నారు. చెరువు,కుంటలు, నాళాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న హైడ్రాపై ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.సమావేశంలో పార్టీ నాయకులు గయజోద్దీన్, మధు,రాశద్, సందీప్ యాదవ్, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మంచి భోజనం అందించాలి

నంగునూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త : హాస్టల్‌లో చదివే పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని తహశీల్దార్ సరిత అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఓ లక్ష్మప్ప, వైద్యాధికారి సరితతో కలిసి మండల పరిధిలోని పాలమాకుల షెడ్యూల్ కులాల సంక్షేమశాఖ బాలుర హాస్టల్‌ను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నార. వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలపై తరచు హాస్టల్‌ను సందర్శించాలని స్థానిక సిబ్బందికి సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్ లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అలాంటి వ్యాధులు దరిచేరకుండా వైద్య సిబ్బంది సూచనలు, సలహాలు పాటించాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ అనురాధ, హాస్టల్ వార్డున్ గణేష్, హెల్త్ అసిస్టెంట్ మహేందర్, పంచాయతీ కార్యదర్శి అనిత, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాల సీజ్

టిప్పర్లను సీజ్ చేసిన దృశ్యం

కొమురవెల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త : కొమురవెల్లి గ్రామ శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక హిటాచి, ఆరు టిప్పర్లను సిద్దిపేట టాస్క్‌ఫోర్స్,కొమురవెల్లి పోలీసులు సీజ్ చేశారు. అక్రమంగా మట్టిని తరిలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించిన మండల అధికారులు

బెజ్జంకి, ఆగస్టు 31, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను శనివారం తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రవీణ్, మండల ప్రాథమిక వైద్యాధికారిలు సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, తరగతి గదులను, వంట గదిని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్వేత,పంచాయతీ కార్యదర్శి ప్రణీత్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేటి సీపీఎస్ వ్యతిరేక ర్యాలీని విజయవంతం చేయాలి

-పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సబ్బని శ్రీనివాస్, సుంకరి కృష్ణ

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు31 ప్రభాతవార్త: సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పురస్కరించుకొని పీఆర్టీయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మెదక్ జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ జేఏసీ నిర్వహించే ర్యాలీ కార్యక్రమానికి పీఆర్టీయూ సభ్యులందరూ హాజరు కావాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సబ్బని శ్రీనివాస్, సుంకరి కృష్ణలు కోరారు.

శనివారం వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్ నుండి రాందాస్ చౌరస్తా వరకు పెన్షన్ విద్రోహ దిన నిరసన ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఎల్. మల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శిరిగే చంద్రశేఖర్, ఇమ్మడి సంతోష్ కుమార్, సుభాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీపై బిజెపి జండా ఎగరేద్దాం

-బిజెపి అసెంబ్లి కన్వీనర్ రజనీకాంత్

నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త: నారాయణఖేడ్ మున్సిపాలిటీపై భారతీయ జనతా పార్టీ జెండాను ఏగరేసేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని, అందుకు సభ్యత్వ నమోదును విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ అసెంబ్లి కన్వీనర్ రజనీకాంత్ సూచించారు. శనివారం నారాయణఖేడ్ మండలం, మున్సిపల్‌లో పార్టీ సభ్యత్వం నమోదుపై నాయకులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా పార్టీ అసెంబ్లి కన్వీనర్ రజనీకాంత్ మాట్లాడుతూ ప్రతి బూత్‌లో 2వందలకు పైగా సభ్యత్వాలు నమోదు అయ్యేలా చూడాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, మండల అధ్యక్షులు దశరథ్, ప్రధాన కార్యదర్శి విఠల్, సచిన్ సగునాకర్, వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, వడ్ల సాయందర్, మాజీ సర్పంచ్ సిద్ధయ్యస్వామి, మేకల జ్ఞానేశ్వర్, బీజేవైఎం నాయకులు రవి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, హనుమంతు, పట్నం మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

మనూర్‌లో పౌరహక్కుల దినోత్సవం

మనూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌లో శనివారం పౌరహక్కుల దినోత్సవంను జరుపుకున్నారు. ఈ సందర్బంగా తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అందరితో కలిసి మెలసి ఉండాలన్నారు. గ్రామాల్లో 2 గ్లాసుల సిద్దాంతాన్ని పాటించకూడదని హెచ్చరించారు. గ్రామాల అభివృద్దికి అందరు కలిసి మెలసి ఉండాలన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ ఆర్ఐ రాంచందర్, శంకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కాజా, హెడ్ కానిస్టేబుల్ బల్బీమ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన రాకేష్ శెట్కార్

మనూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని మైకోడ్ గ్రామానికి చెందిన మంగలి మాణిక్యం సతీమణి మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ధ్రాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ శనివారం మణిక్యంను పరామర్శించారు. శనివారం రాకేష్ శెట్కార్ మైకోడ్ గ్రామానికి చేరుకుని మాణిక్యం నివాసంలో మాణిక్యంను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

భౌతిక కాయానికి నివాళులు...

మండల పరిధిలోని రాయిపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు జానీ పటేల్ భార్య మరణించినట్లు తెలుసుకున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ రాయిపల్లికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌పాటిల్, నాయకులు శివకాంత్ పాటిల్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్తా

శివ్వంపేట, ఆగస్టు31 ప్రభాతవార్త: మండల పరిధిలోని బిక్యా తండాకు చెందిన ధనావత్ కున్య నాయక్ కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్తా శనివారం పరామర్శించి 8 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్, నాయకులు సురేష్ నాయక్, లాలు నాయక్, బాల్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు.

వర్షాల వలన ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి - కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: అధిక వర్షాల వలన జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, పోలీసు,వైద్య అరోగ్యశాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ప్రాణ ఆస్థి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిన్యూగావర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ జిల్లాలో రెడ్, ఎల్లో, అరంజ్ కలర్ అలర్ట్ ప్రకటించినందున జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అధికారులు సమన్వయంతో కలిసి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాజ్‌వేలు, లోలెవెల్ వంతెనలు, కల్వర్టులు అధిక వరదలకు పొంగిపొర్లుతాయని దీంతో తెగిపోయే ప్రమాదం ఉన్న వాటిని గుర్తించి పోలీసు శాఖ సహకారంతో బ్యారీకెడ్లు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలు సాగించకుండా చూడాలన్నారు. జిల్లాలో 2200 చెరువులు, కుంటలు ఉన్నాయని వాటిలో 600 చెరువులు పూర్తిగా నిండాయని రాత్రి మొత్తం ఎడతెరిపి లేకుండా వర్షం కురిస్తే చెరువులు, కుంటలు తెగిపోయే అవకాశం ఉన్నందున రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీసుశాఖ సహకారంతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్‌లో 08457 230000 నంబర్‌తో ట్రోల్ ఫ్రీ కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని తెలిపారు. డివిజన్ మండల స్థాయిలో ట్రోల్ ఫ్రీ కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలన్నారు. డెలివరికి సిద్దంగా ఉన్న గర్భిణీలను ముందస్తుగా గుర్తించి ఆసుపత్రుల్లో చేర్పించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోని వాటర్ ట్యాంకులన క్లోరినేషన్ చేయాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. అధిక వర్షాల మూలంగా అధికారలు అర్ధరాత్రి కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే తన దృష్టికి తేవాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో జల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ మల్లారెడ్డి, ఆర్డీఓలు సదానందం, బన్సీలాల్, రామ్మూర్తి, డిపిఓ దేవకీదేవి, డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహమాన్, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అలరించిన బ్లూడే కార్యక్రమం

కోహెడ,ఆగస్టు31,ప్రభాతవార్త కోహెడ మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బ్లూడే కార్యక్రమాన్ని శనివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా విద్యార్థులు బ్లూ కలర్ దుస్తులు దరించి పాఠశాలకు విచ్చేసి వారు రూపొందించిన బ్లూ కలర్ చిత్రాలను ప్రదర్శించారు.తరగతి గదులలో చార్టులలో నీటిరంగు చిత్రాలు అంటించారు.బ్లూ డేకు సంబందించిన ప్రాముఖ్యతను విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ అంజయ్య,ప్రిన్సిపాల్ శైలజలు వివరించారు.

హనుమాన్ ఆలయలో చైర్మన్ ప్రత్యేక పూజలు

నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త: శని త్రయోదశి పర్వదినం, శ్రావణ మాసం ఆఖరి శనివారాన్ని పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ పట్టణంలోని మంగల్‌పేట్‌లోని హనుమాన్ ఆలయంలో శనివారంం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న చైర్మన్‌ను ఆలయ అర్చకుల ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా చైర్మన్ ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు బిఎస్ వీరిశెట్టిని చైర్మన్ శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ శెట్కార్, సాయికుమార్, భక్తులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని

హుస్నాబాద్,ఆగస్టు31,ప్రభాతవార్త ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణతేజ్ అన్నారు.శనివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమాజంలో విస్తరిస్తున్న మారకద్రవ్యాలకు తమ పిల్లలను, విద్యార్థులను దూరంగా ఉండేలా చూడాలన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని,సమాజంలో జరుగుతున్న కొన్ని ఆవాంచనీయ సంఘటనలు వివరిస్తూ వారికి విదించే శిక్షలు తెలియజేశారు.ముఖ్యంగా మహిళలు,బాలికలు అభద్రతాబావినికి లోనవవద్దని,ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు.వారికి ఎవరి వల్ల ఇబ్బంది కలిగినా ఏవిదంగా వ్యవహరించాలో తెలిపారు.తనతో కాదు అనుకున్నప్పుడు 100లాంటి ఎమర్జెన్సీ నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమాచారి,సదానందం,దీకొండ ప్రవీణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కారముంగిలో రైతు కుటుంబాల నిర్ధారణ

నాగల్‌గిద్ద, ఆగస్టు 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని కారముంగి గ్రామంలో శనివారం రుణమాఫీ కాని రైతుల కుటుంబాల సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని శనివారం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. రైతుల కుటుంబాల సభ్యుల వివరాలను సేకరించి యాప్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఓ ప్రవీణ్, ఏఈఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్

హుస్నాబాద్‌టౌన్,ఆగస్టు31,ప్రభాతవార్త తాజా మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్,నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డిలు అన్నారు.శనివారం రోజున పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బిల్లులు చెల్లించకపోవడాన్ని తప్పుపట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ సర్పంచ్‌లు ఎక్కువ ఉన్నారనే నెపంతోనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.వెంటనే బిల్లులు చెల్లించకుంటే వారితో కలసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో నాయకులు పర్షరాములు,శ్యాం,మాటూరి ప్రేమ్,రాజు,లక్ష్మణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలి

బెజ్జంకి, ఆగస్టు 31, ప్రభాతవార్త : మండల కేంద్రంలో అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని నిర్మించిన అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను సామాజిక కార్యకర్త ఉప్పులేటీ బాబు, బీసీ రాష్ట్ర సంక్షేమ సంఘం కార్యదర్శి రంగు సంపత్‌గౌడ్, ఉప్పులేటీ శ్రీనివాస్, బండి శేఖర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

6గురు మట్కా రాయుళ్ల అరెస్టు

జహీరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త: మట్కా జూదం ఆడూతూ గంజాయి అమ్ముతున్న 6 గురిని జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించి పట్టణ ఎస్ఐ ఏ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం... పట్టణంలోని సుభాష్‌గంజ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటి హాల్ దగ్గరలో మట్కా ఆడుతున్నట్లు తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో సంఘటన స్థలాన్ని సందర్శించారు. సంఘటన స్థలంలో 6గురు మహమ్మద్ కాజా పాషా (30), గుర్రం శ్రీనివాస్ (56), మహమ్మద్ అక్రమ్ (32), మహమ్మద్ హర్షద్ (29), మహమ్మద్ సమీ అలియాస్ సమీమోద్దీన్ (48), మహమ్మద్ రఫీ (33)లు ఎండు గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో అమ్ముతూ ఆన్‌లైన్‌లో మట్కా జూదం నిర్వహిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు. ఒకొక్కరి వద్ద 4వందల గ్రాముల ఎండు గంజాయి, అందరి వద్ద రెండున్నర కిలోల గంజాయి, 11 స్మార్ట్ ఫోన్‌లు, 2410 నగదును స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఆన్‌లైన్‌లో మట్కా ఆడిన వివరాలను సైతం సేకరిస్తున్నామన్నారు.

పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ఎక్కడ సమస్య వచ్చిన ట్రోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలి సీపీ డా॥అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రెండు, మూడు రోజులు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సీపీ డా॥అనురాధ సూచించారు. శనివారం ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని చెరవులు, కుంటల నీటి ప్రవాహంపై జాగ్రత్తలు తీసుకోవడంతో పాట ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో మోయతుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున హుస్నాబాద్ నుంచి వరంగల్ వెళ్లే రహదారిపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వరద ఉధృతంగా ప్రవహించే ప్రాంతాలలో ఇరువైపుల ముళ్ల పొదలు, చెట్ల కొమ్మలు,కట్టెలు లేదా స్టాపర్స్ పెట్టి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రజలకు ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే 100 లేదా పోలీసు కమిషనర్ పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబరు 8712667100కు సమాచారం అందిస్తే వెంటనే రక్షణ చర్యలు చేపడుతామన్నారు.

ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్య బృందం

-ముందస్తు సమాచారంతో మూసేసిన ఆర్ఎంపి, పిఎంపిలు

పాపన్నపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త: ప్రథమ చికిత్స కేంద్రాలలో ప్రాథమిక వైద్యాన్ని మాత్రమే అందించాల్సి ఉండగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో ఆర్ఎంపిలు, పిఎంపిలు తమ ఇష్టానుసారంగా యాంటీ బయోటిక్స్, స్థిరైడ్స్ వాడి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదులు అందడంతో డిఎంఅండ్‌హెచ్ఓ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో జిల్లా వైద్య బృంధం ఆరోగ్య కేంద్రాల తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య బృంధం ఆరోగ్య కేంద్రాల తనిఖీకి వస్తున్నట్లు తెలుసుకున్న (అధికారులే సమాచారం ఇచ్చారని అనుమానం) ఆర్ఎంపి, పిఎంపిలు తమ ఆరోగ్య కేంద్రాలకు తాళాలు వేసుకుని మూసేసుకున్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఆసుపత్రిని తనిఖీ చేశారు. మండలంలోని నార్సింగిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు మూసి ఉండటంతో ఆరోగ్య సిబ్బంది చేసేది లేక వెనుదిరిగి వెళ్లి పోయారు. జిల్లా హెల్త్ ఎడ్యుకేషర్ రమా, డిపిఎంలో కోట, సిహెచ్ఓ చందర్, సిబ్బంది రాజశ్రీ, క్రాంతి, శ్రీనివాస్‌రెడ్డిలు రక్త పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సందర్బంగా విలేఖరులతో మాట్లాడుతూ అనవసరమైన యాంటిబయోటిక్స్, సిరాయిడ్స్‌లను వినియోగించకుడదన్నారు. విష జ్వరాలు విజృబిస్తున్న తరుణంలో కేంద్రాలలో బెడ్స్ ఏర్పాటు చేసుకుని సెలాన్‌లు ఎక్కించడమే కాకుండా రకరకాల మదుల వాడి ప్రాణాలకు ముప్పు తేవదన్నారు. ఇష్టానుసారంగా పరీక్షలు నిర్వహించి ప్రాణం పోయే సమయలో ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయడం సరికాదని హెచ్చరించారు. ఇష్టానుసారంగా చికిత్స అందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

పాపన్నపేటలో ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా వైద్య బృంధం

చీకోడ్‌లో ఇంటింటా జ్వరం సర్వే...

మండల పరిధిలోని చీకోడ్ గ్రామానికి చెందిన వడ్ల హర్షిత్ (11) డెంగ్యూ వ్యాధితో మరణించడంతో శనివారం మండల వైద్య బృంధం గ్రామాన్ని సందర్శించి ఇంటింటా జ్వరం సర్వేలు చేపట్టారు. డెంగ్యూ, జ్వరాలు తగ్గుముఖం పట్టాయని సిహెచ్ఓ చందర్ తెలిపారు. రోగాల నివారణకు మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు భయాందోనలు పడాల్సిన అవసరం లేదని చందర్ ప్రజలకు సూచించారు.

నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

కంది, ఆగస్టు 31, ప్రభాతవార్త: ఈ నెల 1వ తారీఖున ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సర ఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అదికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కందిలోని 132/33కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా చేర్యాల, ఇంద్రకరణ్ సబ్ స్టేషన్‌ల పరిధిలోని కాశీపూర్, కలివేముల, తోపుగొండ,చెర్లగూడెం, ఎద్దుమైలారం, జుల్కల్, ఇంద్రకరణ్, చేర్యాల, కంది తండా, చీమ్నపూర్ తండా తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

7న రుణఖాతా తప్పిదాలను బ్యాంకుల్లో సరిచేసుకోవాలి

- మండల రైతులకు ఏఓ మహేష్ చౌహాన్

మనూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త: రుణమాఫీ కాని రైతులు తమ ఆధార్‌కార్డు, బ్యాంక్ రుణ అకౌంట్‌లలో తేడాలు ఉంటే ఈ నెల 7న బ్యాంకులకు వెళ్లి తప్పిదాలను సరిచేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్ చౌహాన్ సూచించారు. ప్రతి బ్యాంక్‌లో లోన్ నోడల్ అధికారి కరెక్షన్ అండ్ ఎడిట్ ఆప్షన్ ఇవ్వడం జరిగిందన్నారు.

భక్తులతో కిటకిటలాడిన చాకరిమెట్ల ఆలయం

శివ్వంపేట, ఆగస్టు31 ప్రభాతవార్త: మెదక్ జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముక్కుల గ్రామ శివారులో గల చాకరిమెట్ల ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకొని ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ మాట్లాడుతూ శ్రావణమాసం శనివారం పురస్కరించుకొని ఆంజనేయ స్వామికి విశేష పూజలు జరుగుతున్నాయని, శ్రావణమాసం చివరి శనివారం కావడంతో ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు కొడకంచి సత్యాగౌడ్ జ్ఞాపకార్థం సత్యాగౌడ్ కుమారులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కొడకంచి రవీందర్‌గౌడ్, కొడకంచి నర్సింలుగౌడ్‌లు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవదత్తుశర్మ, ప్రభురాజశర్మ, శ్రీ వాస్తవ శర్మ, ఆలయ సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్, ప్రకాష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శని త్రయోదశి పూజలు

ఝరాసంగం, ఆగస్టు 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని బర్దీపూర్‌లోని ఆధ్యాత్మిక కేంద్రమైన దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో కొలువున్న శనేశ్వర స్వామిని శనివారం శనిత్రయోదశి పర్వదినిన్నా పురస్కరించుకుని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ శ్రీ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌ల ఆధ్వర్యంలో శనేశ్వరుడికి తైలాభిషేకం చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలతో పాటు కర్నాటక ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని శనైశ్వరుడిని, జ్యోతిర్లింగాలను, పంచ వృక్షాలను, ఆశ్రమ పీఠాధిపతులను దర్శించుకున్నారు.

ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

పదవీ విరమణ పొందిన లెక్చరర్ అశోక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు31 ప్రభాతవార్త: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. అరుణబాయి. తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కేఎస్.ఎస్ రత్నప్రసాద్‌లు అన్నారు. శనివారం సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ లెక్చరర్ మర్పల్లి అశోక్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అశోక్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్స్ అరుణబాయి, డా.కేఎస్.ఎస్ రత్నప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా పదవీ విరమణ పొందాల్సి ఉంటుందన్నారు. అశోక్ గత 25 సంవత్సరాలుగా విద్యను బోధిస్తూ ఎంతో మందికి ఆదర్శప్రాయుడయ్యాడని కొనియాడారు.